రత్న

శర్మ చేతిమీద ఉంగరం చూడగానే కొందరు చుట్టూ మూగారు. వారిలో ఒకరు శర్మచేతిని పైకెత్తి గబ్బుకాయంత ఉన్న కెంపుని ఆశ్చర్యంతో పరీక్షిస్తూ ఉంటే తక్కినవారిలో దానినిగురించి చిన్నవాదం పెరిగింది. నిజమయినదే నని కొందరంటే 'ఇమిటేషన్' నని మరి కొందరన్నారు. ఒకవేళ నిజమయితే శర్మ కింత పెద్దరాయి కొనేందుకు డబ్బు ఎక్కడిదని మాకు తప్ప ఎవరికీ తోచినట్లు లేదు.

"శుద్ధ 'ఇమిటేషన్'! అసుమానం లేదు." ఒక పెద్ద కంఠం వినిపించగానే గదిలో గొడవ కొంచెం తగ్గింది. "అంటే నంటారా?" శర్మ నవ్వుతూ కాయ్యి నిడిపించుకుని తనచుట్టూ మూగినవారి తలలపైన నుంచి గణపతిరావుగారి వైపు చూపాడు. కాని అంత ఖచ్చితంగా 'ఇమిటేషన్' అని చెప్పిన గణపతిరావుగారు తల తిప్పేసుకుని ఒక బల్లదగ్గిర కూర్చున్నాడు.

కో. తిరుమలరావు.

"అవును, గణపతిరావుగారూ! సరిగా పైనా చూడలేదు. ఎలా చెప్పగలిగారూ?" అని ఎవరో అడిగారు. ఆయన జవాబేమీ చెప్పలేదు; పైగా జేబులోనుంచి చిన్న చుట్ట ఒకటి తీసి వెలిగించటం మొదలు పెట్టాడు. ఆయన చుట్టూ చేరినవారిలో ఇద్దరు దాని ఘాటుకు తట్టుకోలేక దూరంగా జరిగిపోయారు. శర్మమాత్రం గణపతిరావు గారికి ఎదురుగా కూర్చుని, "చెప్పాలి! తప్పించుకు పోతే ఊరుకోం," అన్నాడు. అప్పటికీ గణపతిరావుగారు మాట్లాడలేదు. పొగ వదులుతూ కూర్చున్నాడు. మా కళ్ళబుల్లో ఏది జరిగినా సరే ఆయన కోక్యం కలిగించుకో వలిసిందే; అందుచేత ఈ మౌనం మాకు నచ్చలేదు. "చెప్పి తీరా" లన్నాము, కొన్ని క్షణాలతర్వాత గణపతిరావుగారు. "ఏదీ, ఉంగరాన్నిలా ఇవ్వండి," అన్నాడు. దాన్ని పరీక్షించి, "అనుకున్నట్లే, పూర్తి నకిలీ!" అని బల్లమీద నిర్లక్ష్యంగా విసిరి వేశాడు.

"రత్నపరీక్ష క్షుణ్ణంగా తెలిసినవాడికి కాక లెక్కటోయ్!" అన్నా రెవరో వెనుకనుంచి. అందరూ గొల్లుమని నవ్వారు. గణపతిరావుగారు గంభీరంగా, "అసుమాన

పరీక్ష

మేమున్నా ఉంటే 'ఎక్స్‌రే' తీయిం చండి." అన్నాడు. ఇందాక వెనుకనుంచి అరిచిన అతను, "వీటికన్నా పెద్దవి చూసిన మనకి ఒక లెఖ్ఖనా?" అన్నాడు మళ్ళీ.

"నిజంగా చూశారండీ!" శర్మ ఆశ్చర్యం నటిస్తూ అడిగాడు.

"కావలిసినన్ని." గణపతిరావుగారు చుట్టపాగ దట్టంగా వదిలారు.

"ఎంత పెద్దవండీ?" శర్మ మళ్ళీ అడిగాడు.

"నిమ్మకాయ లంతవా!" ఈ మాట ఇంకొక రెవరో పక్కరింపుగా అన్నారు. గణపతిరావుగారు గొంతుక సవరించుకున్నారే గాని మాట్లాడలేదు.

"పోనీ కోడి గుడ్లంతవా?"

"అంతకన్నా" గణపతిరావుగారి గొంతుక కొంచెం బొంగురు పోయింది." చూట్టమే కాదు, బూడిదచేసి పారేశా."

"బూడిద చెయ్యటమేమి టండీ?" శర్మ కనుబొమలు రెగరేశాడు.

గణపతిరావుగారు గొంతుక మళ్ళీ సవరించుకుని "ఈ మధ్య కాఫీ కావుందన్నారు. ఒకరన్నా కోసం కబురుపంపించండోయ్ ఎవరైనా..." అన్నాడు. "తెప్పిస్తే తెప్పాళ్ళే!" మొదట ఆయన్ని పక్కరించిన కంఠమే మళ్ళీ వ్యంగ్యంగా పలికింది.

"భరతపురం జమీందారుగారి కాలంలో ..." అని గణపతిరావుగారు మొదలుపెడుతూ ఉండగా కాఫీ వచ్చింది.

"పోదాం పద! భరతపురం జమీందారు అరి కాలమూ, క్రీస్తుపూర్వమూనూ" పట్టాభి ఖంతగట్టిగా మాట్లాడ్డంలో కాళ్ళం లోపించిందనిపించిందిమాకు. కాని గణపతిరావుగారు ఒకపాలి ముఖం చిట్లించుకొనడంతప్ప వేరేదీమీ చెయ్యలేదు. పట్టాభి కాలాలని పెద్దచప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయాడు. "ఊ! ఆయనకాలంలో?" శర్మ గణపతిరావుగారిని పరామర్శలంతో అడిగాడు. అతని ఉంగరం సంగతి అందరూ మరిచిపోయినట్లున్నారు.

"ఇది పాతిక ముప్పైసంవత్సరాలక్రిందటి మాట. (అని గణపతిరావుగారు చెప్పడం మొదలుపెట్టాడు) అప్పటికి నా కూ నా అంతే వయస్సుండేదేమో! సత్యారాయణుడు గారు-జమీందారుగారి పేరు అదే - ఒకపాత కాలాలు వెడుతూ నా కోసం కబురు పంపారు. నన్ను కూడా వెంటరావలసిందిగా కోరారు. అప్పటికి నాకింకా రక్షాలు మీసం ఇవ్వడం కూడా తెలిసినంత లేదు.

METTUR INDUSTRIES LTD
METTUR MULL

మెట్టూరు

మల్లులు • లాంగ్‌క్లాత్

మెట్టూరు మల్లులు - శ్రేష్ఠమైన మల్లులు

తయారించువారు
మెట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మెట్టూరు డామ్ ఆర్. యస్., సేలం జిల్లా

మ్యానేజింగ్ ఏజెంట్లు
డబ్ల్యు. ఎ. బియర్డ్‌సెల్ & కంపెనీ
(ప్రైవేటు) లిమిటెడ్, మద్రాసు-1

ప్రతి ఉదయము
ఉత్సాహముతో
మేల్కొనండి



క్రొత్తగా
వృద్ధిపొందింపబడిన
స్టెర్న్స్

బై-కోలేట్స్

[illegible] టేబ్లెట్స్ ప్యాకింగులో ఇప్పుడు దొరకుచున్నది.
[illegible] లండ్ [illegible]

అయినా జామీన్ ఆయనకి ఉంటే అభిమానం వల్ల వెంటరమ్మన్నారు. ఇంతకీ ఆయన బొంబాయికి వెళ్లడం ఒక పెద్దరత్నాన్ని కొనడంకోసమని చెప్పడం మర్చిపోయాను. అది ఈదేశానికి వచ్చినట్లు పేపర్లలో కూడా పడింది. చాలామంది దాన్ని కొనటానికి ఎగబడుతున్నారని సర్వారాయుడుగారు చెపితే నేను ఆశ్చర్యపడలేదు. కాని ఈయన ఎలా గయినా తక్కువధరకంటే ఎక్కువ పాడి కొనేస్తాడని నాకు తెలుసు. నేను కూడా వెంట వెడుతున్నానాయను...

"బొంబాయి చేరిన గంటలోనే ఆ రత్నం అమ్మకానికి పెట్టిన వర్తకుని అంగడికి వెళ్ళాము. వెళ్లిన అరగంటలోనే దేశం మునిగించిపారేశాము. కనీసం ఒకపార్టీ, ఇద్దరు గుజరాతీలు, ముగ్గురు మార్వాడీలు, నలుగురు మహారాజులు ఆయనకు పోటీగా వచ్చారు. కాని ఏంలాభం? ఓడిపోయారు.....

"రత్నాన్ని అమ్మిన వర్తకుడు దాన్ని ఎలా తీసుకువెడతారని అడిగాడు. 'ఇన్సూరెన్సు' విషయమై ప్రస్తావిస్తే సర్వారాయుడుగారు అతన్ని ఉరిమిచూసి, 'మా వగ్గరున్నవాటి సెప్పడూ భీమా చేయవలసిన అవసరం రాలేదన్నారు. వాడు కిక్కురుమనకుండా ఊరుకున్నాడు. సరే, మేము విగిన హోటలుకు తిరిగి వచ్చేశాము. నమ్మితే నమ్మండి, లేకపోతే పొండి కాని ఆ రత్నం కనీసం కోడిగుడ్డంతేగా ఉంది. సర్వారాయుడుగారు విశ్రాంతి తీసుకుంటూ ఉండగా నేను దానిని తీవ్రంగా జాగ్రత్తగా పరీక్షిస్తూ ఉన్నాను.

"టెలిఫోన్ గంట మోగింది. 'రిసీవర్ తీసి, 'హల్లో' అన్నాను. "భరతపురం జమీందారు గారా?" అని అడిగారు. 'ఆయన నిద్రపోతున్నారు నాతో మాట్లాడవచ్చు, అన్నాను. "మేము హోటలువాళ్ళంలెండి, ఆయనకోసం ఎవరో అడుగుతున్నారు." 'వారు కనెక్షన్ ఇవ్వండి' అన్నాను. కొంతసేపైన తర్వాత ఎవరో భరతపురం జమీందారుగారి కార్యదర్శితో మాట్లాడుతున్నారా?" అని అడిగారు. 'ఇందుమించు' అని జవాబిచ్చాను. 'మీరు కొన్న రత్నాన్ని భీమాచెయ్యలేదని విన్నాను. వారేదు కారానింగ్-దాన్ని కాజేయ్యబోతున్నానని ముందేచెప్పున్నాను. జాగ్రత్త పడండి!...' అవతల రిసీవర్ పెట్టేశారు. కారానింగ్ అనగానే వాడుంటే కొంపదీసి కొంపదీసి కొట్టుకుంటి. అతనికేమి విసిరి కాకపోతే? వేరేంతోళ్లు వేసుకొనిన ఎత్తు కొంచెం! అతనికోసం పోలీసు వెలా వెతుకుతున్నారో ఎవరికి తెలియదు? కొంచెం [illegible]

రాయుడుగారు టెలిఫోన్‌గురించి అడిగారు. దాచకుండా చెప్పేశాను. ఇద్దరం దాని విషయమై ఆలోచించసాగాము. పోనీ ఫిర్యాదు చేయించి పోలీస్ రక్షణక్రింద వెడదామా అంటే సర్వాయుడుగారు నామీద కూడా విరుచుకుపడ్డారు.

"చివరకు ఈ నిర్ణయానికి వచ్చాము— ఏం! పట్టాభి! వెళ్ళిపోతానన్నావ్ మళ్ళీ వచ్చావ్ ?" అంటూ గణపతిరావుగారు మధ్యలో కథని ఆపేసి ప్రశ్నించాడు. మేమెవరం పట్టాభి గాకని గమనించనే లేదు! ముందు కొంచెం తికమకపడ్డా, తర్వాత, 'నీ కథని విని ఆనందించాలనికాదు! ఏం కోసుస్నావో తెలుసుకుందామని!' అని పరిహాసాడు పట్టాభి. వారిద్దరిమధ్యా ఉన్న పోటీవల్ల ఇటువంటి సంఘర్షణలు జరుగుతూనే ఉండేవి; పట్టాభి కూడా ఏదో కల్పించుకుందామని మనుకునే వాడు కాని ఎప్పుడూ గణపతిరావుగారు అతన్ని మాట్లాడనీయకుండా చేసేవారు.

"సరే; అయినా ఇటువంటివి జాలాంటి వాడు చెప్తేతప్ప నీకెలా తెలుస్తాయి ?

"ఏమంటున్నాను ? ఏర్పాట్లనుగురించి కదూ ? అసలు మేము ఆమర్నాడు బొంబాయిని వదిలి తిరిగివచ్చేద్దామనుకున్నాము. ఇప్పుడు సర్వారాయుడుగారూ నేనూ కొత్త 'ప్లాన్' వేశాము. ఆ రత్నానికి గాజు నమూనా ఒకటి చేయించి దాన్ని నేను తీసుకువెళ్ళేటట్టూ, ఈ సంగతి ఎవరికీ తెలియనీయకుండా అసలు రత్నాన్ని నేను తీసుకుని వదుతున్నట్లు పుకారు పుట్టించేట్టూ నిశ్చయించాము. మీకు రెండు అనుమానాలు కలుగవచ్చు. ఒకటి, వెంటనే నకిలీ రత్నాన్ని సంపాదించటం ఎలాగ? రెండు, ఈ పుకారు పుట్టించడం ఎలాగ ?

"సర్వారాయుడుగారికి ఇవే అనుమానాలు తోచాయి. కాని నా సలహాప్రకారం నడుచుకున్నాడు కనుక చిక్కుమీ లేకపోయింది. వెంటనే నాకు తెలిసిన గాజు వర్తకుడి దగ్గరకుపోయి ఒకనకిలీ చేయించుకుని వచ్చాను. (అతను నాకు బాగా స్నేహితుడు గనుక చిక్కుమీ లేకపోయింది.) ఇంతలో హోటల్ వాళ్ళతో చెప్పి రేపు ప్రయాణానికి నా టిక్కెట్లను ఆ వేళకు మార్చుకున్నాను. ఇదివరకే చెప్పేటప్పుడు, వీలుంటే ఒక పెట్టె మీద్దాంశాకి 'రిజర్వ్' చెయ్యమని కోరాను. వీలునిబట్టి ప్రయత్నిస్తామన్నారు. సర్వారాయుడుగారు అసలు, నకిలీరత్నాలు రెండిటినీ రెండు పెట్టెలలో పెట్టాడు. ఇవి రెండూ అచ్చం ఒకవిధంగానే ఉన్నాయి. ఇక్కడ ఒక నకిలీది నాకిస్తానన్నాడు. మద్రాసు చేరగానే తనకు హైదరాబాద్‌కు టెలిగ్రామ్ ఇవ్వమని కోరాడు. అక్కడ అతను కాలూరుకాకి దాన్ని నే నిశ్చయించాను. అన్నట్లు చెప్పటం మర్చిపోయాను. మేమిద్దరం కూడా హైదరాబాద్ మీదుగా వద్దామని మొదట అనుకున్నాము లెండి. "గణపతీ! తుపాకి ఏమైనా తీసికెడ్తావా?" అని అడిగాడు ఆయన. నేను అక్కర్లేదన్నాను. అసలీకాక నాకు లైసెన్సు కూడా లేదు. 'పోనీ కనీసం ఒక కత్తి అయినా దగ్గిర ఉంచుకో!' అన్నాడు సర్వారాయుడుగారు. దేవుడిచ్చిన చేతులున్నాయి చాలన్నాను.

"రేపు తిక్కట్లు దొరికాయని వేళ చెప్పనక్కర్లేదు. సిద్ధమయి బయలుదేరబోతూ ఉంటే సర్వారాయుడుగారు, 'ఇదిగో!' నని రత్నాన్ని ఇచ్చారు. లాగూ జేబులో పెట్టుకున్నాను. ఆయనదగ్గిర కలపు పుచ్చుకుని స్టేషన్‌కు బయలుదేరాను. విశేషమేమీ లేకుండానే ప్రయాణం మొదలు పెట్టాను. పెట్టె మీద్దాంశా క్రిందే ఉండి గనుక తలుపులన్నీ బిడాయించిపడుకున్నాను. పడుకున్నానే కాని నిద్రపట్టిందని చెప్పలేను. రాత్రి రెండుమూడు సార్లు కిటికీని, తలుపుని ఆడించి చూసినట్లు అనుమానం వేసింది. డొంగలా నేమాత్రం నకిలీరత్నాన్నే కదా అని నవ్వుకున్నాను.

"సక్రమంగా మద్రాసు చేరుకున్నానండీ: స్టేషన్‌కు సర్వారాయుడుగారి తాలూకు కారూ, డ్రైవరూ వచ్చారు. నా ప్రయాణంలో జరిగిన అకస్మాత్కమయిన మార్పువల్ల, తన యజమాని ఉళ్ళో లేకపోవడం వల్ల, తను మాత్రం వచ్చానని చెప్పాడు కారు డ్రైవరు. నేను వెళ్ళే చోటు అడవిగూడెంలో ఉంది. చుట్టుపక్కల ఇళ్లు అట్టేలేవు. ప్రస్తుతం తనూ ఇంకా ఇద్దరు ముగ్గురు నౌకర్లూ తప్ప ఇంట్లో వేరెవరూ లేరని డ్రైవరు చెప్పాడు.

"ఇంటిలో సామాను దించిన తర్వాత స్నానానికి వెళ్ళాను. పనివాళ్ళలో ఒకడు అప్పటికే వేడినీళ్లు కాస్తున్నాడు. మధ్య బొగ్గు పేసి దుట్టూ కాగు ఉండే రకం బాయిలర్ మీరు చూసే ఉంటారు. అతన్ని పంపివేసి తలుపు వేసుకున్నాను. లాగూ జేబులో పెట్టె చేతికి తగిలింది. ఎందుకో దాన్ని తీసి రత్నాన్నొకసారి చూడ బుద్ధివేసింది— గాజుదే అయినా అందంగా ఉంది. అగడిలో వెలుగు అట్టే లేకపోయినా ధగధగ మెరిసిపోతోంది! సర్వారాయుడిగారి నడిగి దాన్ని తీసుకోవాలనుకున్నాను! సరే, దాన్ని ఒక మూలపెట్టి చొక్కా తీసెయ్యబోతూంటే తలుపుతెరో తట్టారు. 'ఎవరది?' అన్నాను గట్టిగా. 'నేనే, తాతాసింగ్‌ను!' అని జవాబు వచ్చింది. పంతిగాడ గలో పడ్డాను. గాజు రత్నాన్ని జాడీకి ఇచ్చేసియ్యమనూ తేక ఎదిరించటమూ, అని. ఆ అవస్థలో కూడా

(వేరే పేజీ చూడండి)

RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనతి కెండి, చిన్న దవడో తిరిగి యథాప్రకారం అయి పోవు సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 అ॥ వి. పి. 1-4-0 కొనలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 అ॥.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక్ పేటబిల్డింగ్స్, అజంపూరాపూర్ రోడ్ పద్ద, హైదరాబాద్ (దక్కన్) A. P

నారసింహా తైలం

బంగారుతో సమానము. మేహము, విళాక, విస్ఫుటపవగైరా హరించి బలము రక్తవృద్ధికగ్గించును. 24 తో డబ్బీ రు. 8-8-0. పోస్టేజి రు.1-1-0

పి. సి. పి అండ్ కంపెనీ ఆయుర్వేద పరిశోధనాలయం, పెనుగొండ (P.O.) వెలూరుజిల్లా

* కుమారి మాత్రలు *

బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకుబాధలన్నీ తొలగించును వాడా : రు. 3 స్పెషల్ రు. 5 అదివ స్పెషల్ : 8/- ఇంగ్లీషు పేజ్ చూడండి.

DEVTE & [illegible] A [illegible]

డాక్టరీ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరిక గా కూర్చొని వుండెవ్వరును, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రజిస్ట్రేషన్ పొందిన కాలేజ్ ద్వారా మీరూ డిప్లొమా పొందవచ్చును ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి

Indian Homoeopathic College (AWM) Jullundur City

ఉచితము : "క్రీస్తు జీవిత చరిత్రలో గమనాంశములు" ఆత్మీయ అనుభవమునకు అమోఘమైన సాధనము. చదువుటకు నిశ్చయించువారు ఉచితముగ తెప్పించుకొనుడు. పోలోక్ స్టడీ డివిజను, తెలుగు శాఖ, బాక్సు నెం.86, బెంగుళూరు-1.

ఏ వర్తకుడి రచన పోటీలు

తెలుగు, హిందూస్థానీ (లిపి, దేవనాగరి లేక పర్షియన్) భాషలలో చివరి తేది 31-8-60 వివరములకు – సవకళాకేంద్ర, ఆలబాల్, హైదరాబాదు-10 పు కి న. పై. స్టాంపులు పంపుతూ వ్రాయండి.

నుండి వెంకటశాస్త్రి చేసిన మోసము తెలుసుకొనెను. వానిని శిక్షించుటకు తను కూడా తెలివి తక్కువపని చేసినని అని తెలుసుకొనెను. కనుక వెంకట శాస్త్రులను ఏమియూ అనలేక పోయెను. కానీ వెంకటశాస్త్రి రాజు వద్దకు వెళ్లి తనుచేసిన మహాపరాధమును మన్నింపుమని ప్రార్థించాడు. రాజుగారు పండితుని తెలివికి ఎంతో మెచ్చుకొని అనేక కానుకలు ఇచ్చి తన ఆస్థాన పండితునిగా చేర్చుకొనెను. నాటినుండి వీరు పండితుడు గొప్ప పండితుడయినాడు. ★

నలుగురు కొడుకులు

(49-వ పేజీ తరువాయి)

ఉన్నట్లు తినపోదగులకు తెల్పాడు. వారంతాకలిసి ఒకచోటలో బయల్దేరారు.

నాల్గురోజులు ప్రయాణం చేసి వారు భీముడు చెప్పిన ద్వీపాన్ని చేరారు. రాత్రుడు రాకుమారుడు ఒక చెట్టుకు బంధించి నిద్రపోతున్నాడు. రాముడు వాడికి తెలియకుండా ఆమెను ఓడెక్కించాడు. ఇంతలో పెద్ద కేకలు వేస్తూ రాక్షసుడు ఓడ్పుమీదకి గాల్లో వినరసాగాడు. సోముడు వేగంగా తినవిల్లు సంధించి బాణంవదిలాడు. అది వాడిగుండెల్లోంచి దూసుకుపోయింది. వాడు చచ్చాడు. కాని వాడువిరిచిన రాళ్ళ దెబ్బలవల్ల ఓడకొన్ని చోట్ల పగిలింది. చిన్నవాడైన రంగడు ఆపగిలిన భాగాలను యథాప్రకారం ఉంచేటట్లు కుట్టేశాడు. మళ్ళీ వారంతా రాజ్యానికి బయల్దేరారు.

రాజు పరమానందభరితుడై వారికి అంతులేని బంగారాన్ని బహూకరించాడు. రాజన్న గల్లుకొడుకుతో హాయిగా జీవించాడు. ★

రత్నపరీక్ష

(11-వ పేజీ తరువాయి)

వాడి తెలివితేటలకు నాలో నేను ప్రశంసించుకోకుండా ఉండలేకపోయాను! నిజంగా నా దగ్గర రత్నమే ఉండి ఉంటే అప్రమత్తుడనై ఉన్నప్పుడు దొరికించుకొనేవాడు కదా అని.

"'ఊ! తీయి తలుపు' అని గర్జించాడు. నాకు మెరుపులాగ ఒక ఆలోచన తోచింది. గాజు ముక్క అయినా మాత్రం వాడికెందుకు దక్కకూడాలి? ఎదురుగుండా ఉన్న కాగులో పడేస్తే నేమి? అందులో వాడి కళ్ళ ఎదురుగుండా ఈ పనిచేస్తే మొహంమీద కొట్టినట్లుంటుంది! తటాలున తలుపు తీసి రత్నాన్ని, అంటే గాజు ముక్కని, పట్టుకుని కాగుదగ్గర నుంచున్నాను. ఇద్దరు లోపలికి వచ్చారు. అందులో ఒకడు మూగులుగా నూటుపేసుకుని ఉన్నాడు. రెండవ మనిషి పోలీసు దుస్తులలో ఉన్నాడు. ఇది మా పథకం, అని వెంటనే గ్రహించాను....."

గణపతిరావుగారు మాట్లాడటం ఆపి మా వైపు చూశారు. "గొంతుక ఎండిపోయింది. కాఫీ కోసం కబురుచేస్తే..." అన్నారు. విధిలేక కబురు పంపించాము.

"ఆగండి!" అని అరిచాను. గంభీరమైన నా వాలకంచూసి అలాగే ఆగిపోయారు. 'ఒక్క అడుగు ముందుకువేశారంటే ఇదుగో ఈ రత్నాన్ని ఈ నిప్పులో పడేస్తాను!' ముందు నుంచున్న అతను ఏమీతోచక నా వైపు చూస్తూ ఉండిపోయాడు. కాని పోలీసు వేషంలో ఉన్న మనిషిమాత్రం హుంకరించి, 'తారాసింగ్! చూస్తావేం, వాడిపని పట్టించక?' అన్నాడు. వాళ్ళ వైపుగా నా దృష్టి పెట్టి తప్పించుకొనవచ్చేమోనని నేను చూస్తున్నాను. 'తారాసింగ్! ముందు నాకొక సంగతి చెప్పు. ఇక్కడ నాకర్థము ఏంచేశావ?' అని అడిగాను. 'నాలుగు తిన్ని మూలకట్టి పారేశాను,' అన్నాడు పగర్వంగా. ఈ మాట పూర్తిచేశాడో లేదో అతనిజెనుక నాకు నీళ్లుతోడిన పనివానికి ఒక లావుపుకర్రతో పిల్లిలాగ నడుస్తూ ప్రత్యక్షమయ్యాడు. నేనేమీ చూడనట్లు వాళ్లతో 'మీరు తర్వాత ఏం చేసినా పరే ముందు ఇందులో పడేస్తాను నా వైపుకి వచ్చారంటే!' అని రత్నాన్ని ఇంకా పొయ్యి గొట్టందగ్గరకు దింపాను. అదే క్షణంలో వెనుకనుంచి వారిదరి తలపై నా కర్రతో బలంగా కొట్టాడు. గోపాల్- అతని పేరు చెప్పడం మర్చిపోయి నట్లున్నాను. కాని హఠాత్తుగా నా కాలిపైన చురుక్కుమని చీమకుట్టింది. ఆ బాధకి నేను అనుకోకుండా రత్నాన్ని వదిలెయ్యటం, అది నిప్పులో పడిపోవటం, తారాసింగ్ అతని అనుచరుడు క్రింద కూలిపోవడం రెండూ జరిగాయి. గోపాల్ ఎందుకైనా మంచిదని వారిని మరొక దెబ్బకొట్టి కర్రను చేత్తో సిద్ధంగా పట్టుకుని నుంచున్నాడు. నన్ను కుట్టిన చీమను నలిపివేశి గోపాల్ దగ్గరకు వెళ్ళాను. 'కేటీసి పోలీసులకు కబురుచెయ్యాలి సార్!' అతను అంటూ ఉండగా నాకు రత్నం సంగతి జ్ఞాపకంవచ్చింది. వెళి చేశ అయినా నాకు విచారం వేసింది. కాని తిమ్మయించుకుని, గోపాల్‌కు చెప్పేశాను.

పోలీసులు వచ్చేలోగా కాయిలర్ పొయ్యిని ఖాళీచేసి నిప్పును చల్లార్చాను— గాజు ముక్కలైనా దొరుకుతాయేమోనని కాని బూడిదా, బొగ్గూ తప్ప దొరకలేదు!

"రా! కాఫీవచ్చిందా?" గణపతిరావు గారు కాఫీ అందుకున్నారు.

"ఏం, ఎందుకు కలిపించలా?" పట్టాభి ఆశ్చర్యంగా అడిగాడు. తర్వాత గణపతిరావు గారి వైపు చూస్తూ, "అంటే, గణపతిరావు గారూ మీరు పొరబాటున నిజం రత్నాన్నే తీసుకు వచ్చారన్నమాట! రత్నం బొగ్గు పదార్థమే కాబట్టి కాలిపోయి ఉంటుంది!



రత్నపరీక్ష

అంతేనా?" అని అడిగాడు. ఆయన, "అంతే! అందుకనే రత్నపరీక్ష చేస్తున్నాను... మళ్ళీ ఇటువంటి దేనినీ జరుగకుండా..." అన్నాడు. "మరి నీ జవాబు దారుగా లేమన్నారు?" శర్మకి సందేహం కలిగింది.

"ఆ...ఇదంతా జరిగినతర్వాత ఆయనకి జ్ఞాపకం కొంచెం కోపంవచ్చింది. తప్పుగాకి కాకపోయినా అంతడబ్బు పోగొట్టుకున్నాడుకదా అని మాట్లాడకుండా ఊరుకున్నానులెండి! మళ్ళీ ఆయన్ను కలుసుకోలేదు. పాపం పోయిన సంవత్సరమే చనిపోయారు..." గణపతిరావుగారు కాఫీ మింగింది చుట్ట వెలిగించుకున్నాడు. ★

మీ సౌందర్యానికి తగినది

హిమాలయా బుకే టాయ్‌లెట్ పౌడర్

సాటిన్-వంటి మెత్తని హిమాలయా బుకే టాయ్‌లెట్ పౌడర్ మిమ్ముల్ని సుగంధపరచి హాయిగా వుంచును; మీరు అతి సౌందర్యంగా మెరుపట్లు చేయును.

సర్వదా హిమాలయా బుకే టాయ్‌లెట్ పౌడర్ వాడండి.

3 సైజులలో లభించుచున్నది.
పెద్దయు అర్ధభాగపు పాకెట్ సహితం
కేవ పాకెట్ రేటులో

HBP. 3-X-52 TF